LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జనవరి 2017

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మైక్రోసాఫ్ట్ ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ ఫర్ ఐ కేర్ (ఎంఐఎన్ఈ)



మైక్రోసాఫ్ట్ మరియు ఎల్విపిఇఐ సమిష్టిగా 2016 డిసెంబర్ 19వ తేదీన మైక్రోసాఫ్ట్ ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ ఫర్ ఐకేర్ (ఎంఐఎన్ఈ) అనే ప్రపంచ స్థాయి సమాఖ్యను ప్రారంభించారు. నివారించగల అంధత్వ నిర్మూలన మరియు ప్రపంచవ్యాప్తంగా నేత్ర సంరక్షణా సేవల పంపిణీ స్థాయిలకై కృత్రిమ మేధస్సును వర్తింపజేయడం ఈ సమాఖ్య లక్ష్యం. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ కాథరిన్ బి హడ్డా; తెలంగాణా రాష్ట్ర ఐటి, ఇ&సి విభాగాల కార్యదర్శి జయేష్ రంజన్ ఉన్నారు. మైక్రోసాఫ్ట్ తరపున శ్రీ అనిల్ భన్సాలి మరియు శ్రీ ప్రశాంత్ గుప్తా, విడియో సందేశం ఇచ్చిన శ్రీ జోసెఫ్ సిరోష్; ఎల్విపిఇఐ తరపున డా గుళ్ళపల్లి ఎన్ రావు మరియు డా ఆంథోనీ విపిన్ దాస్ పాల్గొన్నారు. భాగస్వామ్య సంస్థల తరపున డా పౌలో స్కోర్ (యూనివర్సిటీ ఆఫ్ సావ్ పావ్లో, బ్రెజిల్), డా రవి బకరాజు (బ్రియన్ హోల్డేన్ విజన్ ఇన్‌స్టిట్యూట్, ఆస్ట్రేలియా) పాల్గొన్నారు. యూఎస్ఏ యూనివర్సిటీ ఆఫ్ రోచెస్టర్‌లోని ఫ్లామ్ ఐ ఇన్‌స్టిట్యూట్ నుంచి డా రాజీవ్ రామచంద్రన్ మరియు యూఎస్ఏలోని బాస్కం పాల్మర్ ఐ ఇన్‌స్టిట్యూట్ నుంచి డా ఎడ్యువార్డో సి అల్ఫాన్సో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రిహాబిలిటేషన్ ప్రారంభం




'ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రిహాబిలిటేషన్' ను డబ్ల్యూహెచ్‌వో రీజినల్ డైరెక్టర్ ఫర్ సౌత్ ఈస్ట్ ఏషియా డా పూనం ఖేత్రపాల్ సింగ్ డిసెంబర్ 15వ తేదీన అధికారికంగా ప్రారంభించారు. తమ సంపూర్ణ వ్యవస్థ ద్వారా ఎల్విపిఇఐ దాదాపు 1,40,000కు పైగా అంధులు మరియు దృష్టి సమస్యలున్న వ్యక్తులకు పునరావాసం కల్పించింది.

### డబ్ల్యూహెచ్‌వో ప్రాంతీయ నిపుణుల సమావేశం



ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన 'రీజినల్ ఎక్స్‌పర్ట్ గ్రూప్ కన్సల్టేషన్: యాక్సిలరేటింగ్ యాక్షన్స్ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్' సమావేశాలు 2016 డిసెంబర్ 13–15వ తేదీలలో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల గవర్నర్, గౌరవనీయులు శ్రీ ఇఎస్ఎల్ నరసింహన్ ప్రారంభించిన ఈ సమావేశాలలో డబ్ల్యూహెచ్‌వో రీజినల్ డైరెక్టర్ ఫర్ సౌత్ ఈస్ట్ ఏషియా డా పూనం ఖేత్రపాల్ సింగ్ కూడా పాల్గొన్నారు.

### నూతన దృష్టి కేంద్రాలు



#142 పలమనేరు దృష్టి కేంద్రం: ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాలో పలమనేరు దృష్టి కేంద్రాన్ని డిసెంబర్ 23వ తేదీన పలమనేరు శాసన సభ్యులు శ్రీ ఎన్ అమరనాథ రెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రానికి పెట్టుబడి సహకారాన్ని వన్‌సైట్ ఫౌండేషన్ అందించింది.



#143 రాయచోటి దృష్టి కేంద్రం: ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలో రాయచోటి దృష్టి కేంద్రాన్ని ప్రభుత్వ సర్కాజీ శ్రీ సయ్యద్ సర్ఫుద్దీన్ హుస్సేనీ మరియు రాయచోటి షాహీ జామియా మస్జిద్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు డా ఎస్ ఏ కె హుస్సేనీ 2016 డిసెంబర్ 24వ తేదీన ప్రారంభించారు. కేంద్రానికి పెట్టుబడి సహకారాన్ని వన్‌సైట్ ఫౌండేషన్ అందించగా ఉచితంగా ఆవరణను షాహీ జామియా మస్జిద్ మేనేజింగ్ కమిటీ అందజేసింది.

### ద్వితీయ శ్రేణి కేంద్రంలో మెల్లకంటి శస్త్రచికిత్స



2016 డిసెంబర్ 8వ తేదీన డా రమేష్ కేకున్నయ తెలంగాణా నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తిలోని కుచ్చకుల్ల రామచంద్రారెడ్డి ఐ సెంటర్లో మూడు మెల్లకంటి శస్త్రచికిత్సలు చేసారు. ఒక ద్వితీయశ్రేణి కేంద్రంలో ఈ శస్త్రచికిత్సలు జరగడం ఇది మొట్టమొదటిసారి.

### డిఎస్ఈకె స్కిల్స్ ట్రాన్స్‌ఫర్ కోర్సు

6వ ఎల్విపిఇఐ సైట్‌లైఫ్ డిఎస్ఈకె స్కిల్స్ ట్రాన్స్‌ఫర్ కోర్సు 2016 నవంబర్ 30 నుంచి డిసెంబర్ 4 వరకూ నిర్వహించబడింది. దీనిలో టీకేసీఐఎల్విపిఇఐ ఫాకల్టీ, వ్యవస్థ నుంచి ఏడుగురు టీకేసిఐ ఫెల్లోలతో సహా దేశ నలుమూలలనుంచి 11మంది కార్నియా నిపుణులతో పాటు అంతర్జాతీయ ఫాకల్టీగా అమెరికా సియాటెల్ నుంచి డా ఆడ్రీ టాల్లీ రోస్తోవ్ పాల్గొన్నారు.

### గౌరవాలు & పురస్కారాలు

జయ్ చబ్లాని బ్యాంకాక్‌లో 2016 డిసెంబర్ 12వ తేదీన జరిగిన 10వ ఏషియా–పసిఫిక్ విట్రియో–రెటీనా సొసైటీ (ఏపివిఆర్ఎస్) సమావేశంలో ప్రారంభ ఇయాన్ కాన్స్టేబుల్ ఉపన్యాసాన్ని వెలువరించారు. ఆయన ఇంట్రావిట్రియల్జిన్–అప్లిబెర్సెప్ట్ యొక్క వైద్య మరియు ఆర్థిక ప్రభావాల గురించి చర్చించారు.

వివేక్ ప్రవీణ్ దవే చండీగఢ్‌లో 2016 నవంబర్ 30 డిసెంబర్ 4 వరకూ జరిగిన విట్రియో–రెటినల్ సొసైటీ ఇండియా (విఆర్ఎస్ఐ) రజతోత్సవ సమావేశంలో బెస్ట్ ఫ్రీ పేపరుకు ఇచ్చే జె ఎం పహ్వా పురస్కారాన్ని అందుకున్నారు.

సుభ్రత చక్రబర్తి అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ (ఆర్వో) గ్లోబల్ మెంటార్‌షిప్ కార్యక్రమంలో 2017 సంవత్సరానికి మెంటార్‌గా తిరిగి నియమించబడ్డారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం జూనియర్ పరిశోధకుల ఆసక్తిని సమర్థించడానికి మరియు కొనసాగించేందుకు ప్రారంభించబడింది.

ఉదయ్ అద్దేపల్లి ఫోటోగ్రాఫ్ 'బ్రింగింగ్ స్మైల్స్ అండ్ హాప్పీనెస్ బై ప్రొవైడింగ్ క్లియర్ విజన్' యూఎన్ఎస్‌డబ్ల్యు ఆప్టోమెట్రీ అండ్ విజన్ సైన్స్ ఫోటో మరియు విడియో పోటీ ఏపీఆర్ (యాన్యువల్ ప్రోగ్రెస్ రివ్యూ) 2016లో విజేతగా ఎంపిక చేయబడింది.

కొలంబోలో జరిగిన యూవైటిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో తన 'నార్మలైజ్ క్వాంటిటేటివ్ పిసిఆర్ ఇన్ టీబీ అసోసియేటెడ్ యూవైటిస్' పేపరుకు రిసెర్చ్ ఫెల్లో రాజ్ కిషోరీ రాణా నర్సింగ్ రావు బెస్ట్ ఫ్రీ పేపర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

### అతిథులు & వార్తలు

ప్రొఫెసర్ ఉషా చక్రవర్తి, ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆప్తల్మాలజీ అండ్ విజన్ సైన్స్, క్వీన్స్ యూనివర్సిటీ, బెల్ఫాస్ట్, నార్తర్న్ ఐర్లాండ్; భువనేశ్వర్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'రియల్ వరల్డ్ ఎక్స్పీరియన్సెస్ ఇన్ మేనేజింగ్ డయాబిటిక్ మాక్యులర్ ఎడిమా: న్యూవర్ ఇమేజింగ్ మోడాలిటీస్ ఇన్ డయాబిటిక్ రెటినోపతి'; 6 డిసెంబర్

డా జ్యోతిర్మయి బిశ్వాస్, డైరెక్టర్, శంకర నేత్రాలయ; భువనేశ్వర్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'మై స్టోరీ ఇన్ యూవీఐటీస్'; 10 డిసెంబర్

డా క్రిస్టోఫర్ జె రపువానో, డైరెక్టర్ & కో డైరెక్టర్, రిఫ్రాక్టివ్ సర్జరీ విభాగం, కార్నియా సేవ, విల్స్ ఐ హాస్పిటల్; ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తల్మాలజీ, థామస్ జెఫర్సన్ యూనివర్సిటీలోని సిడ్నీ కిమ్మెల్ మెడికల్ కాలేజీ; హైదరాబాద్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'క్లినికల్ స్పెక్ట్రమ్ ఆఫ్ హెర్పిస్ సింప్లెక్స్ అండ్ వెరిసెల్లా జోస్టర్ వైరసెస్ ఆఫ్ ది యాంటీరియర్ సెగ్మెంట్'; 14 డిసెంబర్

ప్రొఫెసర్ సుసానా మార్కోస్, డైరెక్టర్, విజువల్ ఆప్టిక్స్ అండ్ బయోఫోటోనిక్స్ లాబ్, సిఎస్ఐసి – స్పానిష్ నేషనల్ కౌన్సిల్, మాడ్రిడ్, స్పెయిన్; హైదరాబాద్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'ఆప్టికల్ టెక్నాలజీస్ ఇన్ ఆప్తల్మాలజీ: ఫ్రం బెంచ్ టు క్లినికల్ అప్లికేషన్స్'; 16 డిసెంబర్

## డయాబెటిక్ రెటినోపతిలో సర్టిఫికెట్ కోర్సు

డాక్టర్లకు మరియు నేత్ర వైద్యులకు పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పిహెచ్ఎఫ్ఐ) సహకారంతో ఎవిడెన్స్ బేస్ట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ డయాబెటిక్ రెటినోపతి (సిసిడిఆర్) లో ఒక సర్టిఫికెట్ కోర్సు నిర్వహించబడింది.

- విశాఖపట్టణం జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో 2016 డిసెంబర్ 18వ తేదీన డా హెగ్డే శరత్ (కన్సల్టెంట్, విట్రియో–రెటీనా, ఎల్విపిఇఐ) మరియు డా కెవివి సుబ్రమణ్యం (ఎండోక్రొనాలజిస్ట్) ఈ కోర్సు నిర్వహించారు.
- హైదరాబాద్ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో 2016 డిసెంబర్ 25వ తేదీన డా పద్మజా కుమారి రాణి (కన్సల్టెంట్, విట్రియో–రెటీనా, ఎల్విపిఇఐ) మరియు డా సహాయ్ (ప్రముఖ ఎండోక్రొనాలజిస్ట్) ఈ కోర్సు నిర్వహించారు.

## ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థుల పునరావాస సేవల ప్రదర్శన



సామాజిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులకు విశాఖపట్టణం జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలోని దృష్టి పునరావాసం మరియు దృష్టిమాంద్య సేవల అవగాహనా పర్యటనను 2016 డిసెంబర్ 19వ తేదీన నిర్వహించారు.

## కంటి పరీక్షలు

- విశాఖపట్టణంలోని హార్మనీ ఫుడ్స్ ప్రై లి సిబ్బంది మరియు కార్మికులకు కంటి పరీక్షలు; 17 డిసెంబర్ 2016
- కృష్ణా జిల్లా మచిలీపట్నం న్యాయవాదులకు లాయర్స్ ఛాంబర్‌లో కంటి పరీక్షలు; 21 డిసెంబర్ 2016

## రెటీనా అసాధారణతల కొరకు నూతన పద్ధతులు

ఫాకల్టీ సభ్యులు అషుతోష్ రిచారియా మరియు జయ్ చబ్లానీ కోలకతాలోని ఐఐఎస్ఈఆర్ మరియు బాబా అటామిక్ రిసెర్చి సెంటర్ పరిశోధకులతో కలిసి వ్యాధిగ్రస్తమైన రెటినల్ టిష్యూలను ఆరోగ్యకరమైన టిష్యూలనుంచి వేర్పరచగల ఒక విశ్లేషణా విధానాన్ని రూపొందించారు. కోడ్ ఉపయోగించినప్పుడు మల్టీఫ్రాక్టరల్స్ (పునరావృతమయ్యే కొన్ని సంక్లిష్ట జీవకణాలు) శక్తి ఆరోగ్యవంతమైన వాటికన్నా వ్యాధిగ్రస్త రెటీనా పొరలలో గణనీయంగా అధికంగా ఉన్నట్లు గుర్తించబడింది. అధిక రక్తపోటు వలన హానికలిగే డయాబెటిక్ మాక్యులర్ ఎడిమా వంటి కంటి వ్యాధులను సత్వరంగా కనిపెట్టగల సామర్థ్యం మల్టీఫ్రాక్టరల్ విశ్లేషణకు ఉన్నది.

## వార్షికోత్సవాలు

2016 డిసెంబర్ 3వ తేదీన తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ (టికెసిఐ) ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భారతదేశం నలుమూలలనుంచి వచ్చిన 200కు పైగా కార్నియా మార్పిడి రోగులకు శస్త్రచికిత్సానంతర పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో తేజ్ కోహ్లి వెంచర్స్ తరపున శ్రీ జిమ్ రాజ్ మరియు భారతదేశం, కెన్యా, నైజీరియా, ఇండోనేసియా, ఒమాన్ మరియు ఆస్ట్రేలియాతో సహా ప్రపంచంలోని టికెసిఐ భాగస్వామ్యదేశాల కార్నియా ఫాకల్టీ పాల్గొన్నారు.

ఎల్విపిఇఐ మొట్టమొదటి ద్వితీయశ్రేణి కేంద్రం తెలంగాణా ఆదిలాబాద్ జిల్లా ముధోల్‌లోని భోస్లే గోపాల్‌రావ్ పాటిల్ ఐ సెంటర్ తన 20వ వార్షికోత్సవం 2016 డిసెంబర్ 20వ తేదీన జరుపుకున్నది. దాత కుటుంబానికి చెందిన శ్రీ నారాయణరావు పాటిల్ మరియు ఇతరులు అతిథులుగా పాల్గొన్నారు.

2016 డిసెంబర్ 13వ తేదీన ఒడిషా బెర్హంపూర్‌లోని అర్జున్ వనే ఐ సెంటర్ మొదటి వార్షికోత్సవంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సలహాదారు శ్రీ డి నాగరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్రంలో దృష్టిమాంద్య సేవను శ్రీమతి సుందరీ నాగరాజన్ ప్రారంభించారు.

12వ వార్షికోత్సవం – నందిపేట విజన్ సెంటర్, తెలంగాణా; 1 డిసెంబర్

12వ వార్షికోత్సవం – నవీపేట విజన్ సెంటర్, తెలంగాణా; 1 డిసెంబర్

19వ వార్షికోత్సవం – జాస్తి వి రమణమ్మ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, హైదరాబాద్; 1 డిసెంబర్

6వ వార్షికోత్సవం – శృంగవరపుకోట & చోడవరం విజన్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

3వ వార్షికోత్సవం – మలియపుట్టి & పైడిభీమవరం విజన్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్; 13 డిసెంబర్

18వ వార్షికోత్సవం – గుళ్ళపూడి ప్రతిభా రావు గ్రామీణ నేత్ర సంరక్షణాభివృద్ధి అంతర్జాతీయ కేంద్రం (జిపిఆర్–ఐకేర్), కిస్మత్‌పూర్, హైదరాబాద్; 17 డిసెంబర్

4వ వార్షికోత్సవం – మైలవరం విజన్ సెంటర్, ఆంధ్రప్రదేశ్; 17 డిసెంబర్

9వ వార్షికోత్సవం – జన్నారం విజన్ సెంటర్, తెలంగాణా; 18 డిసెంబర్

3వ వార్షికోత్సవం – టెక్కలి విజన్ సెంటర్, ఆంధ్రప్రదేశ్; 20 డిసెంబర్

3వ వార్షికోత్సవం – వివేకానంద విజన్ సెంటర్, రామకృష్ణ మఠం, హైదరాబాద్, 27 డిసెంబర్

9వ వార్షికోత్సవం – జైనూర్ విజన్ సెంటర్, తెలంగాణా; 27 డిసెంబర్

2వ వార్షికోత్సవం – నరసాయపాలెం విజన్ సెంటర్, ఆంధ్రప్రదేశ్; 28 డిసెంబర్

5వ వార్షికోత్సవం – కొత్తవలస, కె కోటపాడు & కాసింకోట విజన్ సెంటర్, ఆంధ్రప్రదేశ్; 29 డిసెంబర్

4వ వార్షికోత్సవం – మందాస విజన్ సెంటర్, ఆంధ్రప్రదేశ్; 30 డిసెంబర్

## అతిథులు & వార్తలు

డా రాజా నర్సింగ్ రావ్, కో ఫౌండర్ & డైరెక్టర్, ప్రేరణా అనెస్థీసియా క్రిటికల్ కేర్ సర్వీసెస్; హైదరాబాద్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'హౌ డిఫరెంట్ ఈజ్ రిససిటేషన్ ఇన్ పీడియాట్రిక్ పేషంట్ యాజ్ కంపేర్డ్ టు ఎడల్ట్'; 17 డిసెంబర్

కుమారి పుష్పా విజయరాఘవన్, డైరెక్టర్, సద్గురు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్; హైదరాబాద్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం; 'ఓవర్ వ్యూ ఆఫ్ డ్రాఫ్ట్ ఐపి పాలసీ'; 21 డిసెంబర్.

డా వ్యాస్ ఆకొండి, మారి క్యూరీ కోఫండ్ పోస్ట్ డాక్టరల్ రీసర్చర్, విజువల్ ఆప్టిక్స్ అండ్ బయోఫోటోనిక్స్ లాబ్, మాడ్రిడ్, స్పెయిన్; హైదరాబాద్ ప్రాంగణంలో అతిథి ఉపన్యాసం: 'వేవ్ ఫ్రంట్ సెన్సింగ్ అండ్ అబెర్రాషన్ కాంపెన్సేషన్ ఇన్ ఆప్తల్మాలిక్ అప్లికేషన్స్'; 30 డిసెంబర్.

డా ఉమంగ్ మాథుర్, ష్రాఫ్ ఛారిటబుల్ ఐ హాస్పిటల్, న్యూఢిల్లీ; డా ఆషి ఖురానా, సి ఎల్ గుప్తా ఐ ఇన్‌స్టిట్యూట్, మురాదాబాద్; డా దీపశిఖా అగర్వాల్, ఎంజిఎం ఐ ఇన్‌స్టిట్యూట్, రాయ్‌పూర్; డా అజయ్ కులకర్ణి, మనోరమ ఐ కేర్, నాగ్‌పూర్; డా డేవిడ్ పుదుకదన్, లిటిల్ ఫ్లవర్ హాస్పిటల్, అంగమల్లి; డా పరస్ మెహతా, సమీప్ ఐ కేర్, బరోడా; డా నారాయణ్ బోర్దోలోయ్, చంద్రప్రభా ఐ హాస్పిటల్, జోర్హట్; డా వికాస్ మిట్టల్, సంజీవిని ఐ కేర్, అంబాలా; డా హితేంద్ర అహూజా, అహూజా ఐ & డెంటల్ ఇన్‌స్టిట్యూట్, గురుగ్రాం; డా భాస్కర్ రాయ్ చౌదరి, సిఎంఆర్ఐ హాస్పిటల్, కోలకతా; డా బాదే ఒగుండిపె, యూనివర్సిటీ కాలేజ్ హాస్పిటల్, ఇబాదన్, నైజీరియా; డా రికిన్ షా, అల్ సహ్రా ఐ హాస్పిటల్, మస్కాట్, ఒమాన్; డా మిల్లిసెంట్ సి బొరె, యూనివర్సిటీ ఆఫ్ నైరోబీ, కెన్యా; డా నింద్యా లుబిస్, సిసెండో ఐ హాస్పిటల్, బందుంగ్, ఇండోనేషియా; టికెసిఐ 1వ వార్షికోత్సవం; 3 డిసెంబర్.

డా ఆడ్రీ రోస్తోవ్, నార్త్ వెస్ట్ ఐ సర్జన్స్, సియాటెల్, యూఎస్ఏ; డా సాబా అల్–హాషిమి, ఆప్తల్మాలజిస్ట్, లాస్ ఏంజిలస్, యూఎస్ఏ, డిఎస్ఈకె వర్క్‌షాప్; 19–22 డిసెంబర్.

కుమారి స్మితా బెల్లూర్, శాస్త్రీయ గాయని; హైదరాబాద్ ప్రాంగణంలో ప్రదర్శన: 'మిస్టిక్ వర్సెస్: ది సాంగ్స్ ఆఫ్ సూఫీస్, సెయింట్ అండ్ యోగీస్'; 29 డిసెంబర్.

## దాతలు

హైదరాబాద్
ఎం శ్రీనివాసరావు
నామాల శ్రీనివాసరావు
ప్రేమనందిని సత్తుణం
ప్రవీణ్ కుమార్ తండ్లె
రాజ్ కారే
రిలయన్స్ ఫౌండేషన్
శ్వేతా అగర్వాల్
సుజయ్ చంద్రబాబు
స్టార్ట్ హెల్ప్ ఫౌండేషన్
శరత్ చంద్ర తేజస్వి
టి ఎస్ ఆర్ ఆంజనేయులు
వలేరి జీనీ నోరోన్హా

విశాఖపట్టణం
అసెండ్ గ్రీన్ హోమ్స్
గ్రంధి రాజేష్
హార్మనీ ఫుడ్స్ ప్రై లి
ఎస్ వి సునీల్ కుమార్
ఎస్ వి ఆర్ సాగర్
ఆర్ వి ఆర్ ప్రాజెక్ట్స్ ప్రై లి

విజయనగరం
పోతినింది కనక దుర్గమ్మ ఛారిటబుల్ ట్రస్ట్

న్యూఢిల్లీ
ఏటీ & టీ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్

ఔరంగాబాద్
రమేష్ శర్మ

బెంగుళూరు
ఇన్ఫోసిస్ ఫౌండేషన్

కొచ్చిన్
జాయ్అలుక్కాస్ ఫౌండేషన్

లక్నో
రేణు సిన్హా

దుబాయ్
సునీల్ కనల్


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org